**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.13-07-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/188- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.136, ది.11-06-2013లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు, కరువు భత్యము 47.936% నుండి 54.784% వరకు పెంచుతూ, ది.01-01-2013 నుండి 30-04-2013 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-05-2013 నుండి నగదు రూపములో జీతముతోపాటు పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు జి.ఓ.ను రికార్డుచేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C1-111204/2010)

2/189- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.138, ది.13-06-2013 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 47.936% నుండి 54.784% వరకు పెంచుతూ, అరియర్సు ది.01-01-2013 నుండి 30-06-2013 వరకు జూలై-2013 పించనుతోపాటు ఆగష్టు నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున, గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.138, ది.13-06-2013 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పించనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C1-16603 / 2006)

3/190- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల అన్సారీ పార్కుల నందు వాణిజ్య సముదాయములు పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్ (PPP) పద్ధతిపై నిర్మాణములను చేపట్టుటకు నిర్ణయించడమైనది. ప్రస్తుత నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సదరు పనులను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిపై పనులను చేపట్టదలచినది.

సదరు ప్రతిపాదనలకు ది వైస్-చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు గారు, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఈ దిగువ తెలిపిన పనులకుగాను ట్రాన్సెక్షన్ అడ్వైజరీ సర్వీసెస్ తీసుకొనవలసియున్నది.

- ఫైనాన్షియల్
- టెక్నికల్
- లీగల్ కన్సల్టెన్సీ
- ప్రిపరేషన్ ఆఫ్ డాక్యుమెంట్స్
- బిడ్డర్‌ని ఏర్పాటు చేయుట

పైన పేర్కొన్న సర్వీసెస్‌ను తీసుకొనుటకు మరియు అదనముగా 30% కన్సల్టెన్సీ ఫీజు INCAP వారికి చెల్లించుటకు మరియు ప్రభుత్వము నుండి PPP పద్ధతిపై చేపట్టుటకు అనుమతి కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది. (ఆర్.సి. ఇ9-106134/2013).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.185, ది.24-05-2013 నందు వాయిదా వేయడమైనది)

4/191- **బిజినెస్ క్లాస్ బడ్జెట్ హోటల్ :**

నగరంలో ప్రధానమైన వాణిజ్య ప్రాంతములో వున్న బృందావన్ కాలనీలో పాత మునిసిపల్ క్వార్టర్స్‌లోని 1818 చ.గ.ల ఖాళీ స్థలములో బిజినెస్ క్లాస్ బడ్జెట్ హోటల్ BOT పద్ధతి ద్వారా నిర్మాణము కొరకు కౌన్సిల్ వారి ఆమోదము పొందియున్నాము. (రిజల్యూషన్ నెం.4 తేది 24-11-2010). దీని కొరకు శ్రీ పి.ఎస్.ఆర్.కె. సాయి గారిని కన్సల్‌టెంట్‌గా నేరుగా నియమించటం జరిగినది. కన్సల్‌టెంట్ నియామకమునకు ప్రభుత్వం వారి నుండి ధృవీకరణ పొందవలసి యున్నది.

బిజినెస్ క్లాస్ బడ్జెట్ హోటల్ టెండర్స్ ఇన్వైట్ చేయడమైనది. టెండర్లు సబ్‌మిట్ చేయుటకు చివరి తేది 27-1-2011గా నిర్ణయించుట జరిగినది. ఈ దిగువ తెలిపిన 3 కంపెనీలు టెండర్లలో పాల్గొనియున్నారు.

1. M/s. A.P.R. Projects Pvt. Ltd., and Ramky Infrastructure Ltd, consortium
2. M/s. Vijaya Agro Projects Pvt. Ltd., GV Estates & Hotel Pvt.Ltd. consortium
3. M/s. Manjeera Hotels & Resorts Ltd.,

కన్సల్‌టెంట్ ఇవాల్యుయేషన్ రిపోర్టు ప్రకారం పై తెలిపిన 1 మరియు 2 కంపెనీలు క్వాలిఫై కాలేదు. M/s మంజీరా హోటల్స్ అండ్ రిసోర్ట్స్ మాత్రమే క్వాలిఫై అయినది.

M/s మంజీరా హోటల్స్ అండ్ రిసోర్ట్స్ వారికి letter of acceptance ఇవ్వవలసియున్నది. ఇప్పటికి 2 సంవత్సరములు దాటినందున తేది. 14-05-2013 న M/s మంజీరా హోటల్స్ అండ్ రిసోర్ట్స్ వారిని బిడ్ వాలిడిటి ఇవ్వవలసినదిగా కోరడమైనది. తేది. 27-05-2013 న M/s మంజీరా హోటల్స్ అండ్ రిసోర్ట్స్ వారు బిడ్ వాలిడిటి తేది. 30-06-2013 వరకు అంగీకారము తెలియజేసియున్నారు.

ఈ క్రింది తెలిపిన పాయింట్స్‌నకు ప్రభుత్వము వారి అనుమతి పొందవలసియున్నది వారి అంగీకారము కొరకు

1. M/s మంజీరా హోటల్స్ అండ్ రిసోర్ట్స్ నిర్మించే బిజినెస్ క్లాస్ బడ్జెట్ హోటల్ బృందావన్ కాలనీలో పాత మునిసిపల్ క్వార్టర్స్‌లోని 1818 చ.గ.ల ఖాళీ స్థలములో BOT పద్ధతి ద్వారా నిర్మాణము కొరకు మరియు బిడ్ వాలిడిటి 30-06-2013 వరకు
2. శ్రీ పి.ఎస్.ఆర్.కె. సాయి గారిని కన్సల్‌టెంట్‌గా నియమించటం జరిగినది. కన్సల్‌టెంట్ నియామకమునకు ప్రభుత్వం వారి నుండి ధృవీకరణ పొందవలసి యున్నది.

కౌన్సిల్ వారి అనుమతి కొరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(AC(P)-162611/2010 (1)

5/192- హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ యాక్టు 1956 సెక్షను 129-A క్రింద గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్‌లలో మాదిరి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌లో కూడా టెండరు కమిటీని ఏర్పాటు చేయవలసినదిగా ఈ ఆఫీసు లేఖ నెం.10196/JNNURM/2006, తేది: 02-10-2012 నందు ప్రభుత్వము వారిని కోరిన దరిమిలా వారు అంగీకరించుచూ జి.ఓ. ఆర్.టి. నెం.925 యం.ఏ. తేది:05-06-2013ను జారీ చేసినారు. ఈ జి.ఓ. ప్రకారము విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌లో కూడా రూ.50.00 లక్షల పైబడి విలువ కలిగిన పనులకు సంబంధించిన టెండర్లను రికమండ్ చేయుటకుగాను ఈ క్రింద పేర్కొనబడిన అధికారులతో కమిటీ వేయటమైనది.

| | | |
|---|---|---|
| 1. చీఫ్ ఇంజనీరు, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ | - | ఛైర్మన్ |
| 2. సూపరింటెండింగ్ ఇంజనీరు (సంబంధించిన) విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్. | - | కన్వీనరు |
| 3. సూపరింటెండింగ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్, గుంటూరు | - | మెంబరు |

4. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్, _ మెంబరు
సివిల్ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ కాలేజి,
నాగార్జున యూనివర్శిటీ.

5. ఎగ్జామినర్ ఆఫ్ ఎక్కౌంట్సు, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ - మెంబరు

అందుచేత ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన జి.ఓ.ఆర్.టి. నెం.925 యం.ఏ. తేది:05-06-2013ను రికార్డుచేసి అమలు చేయుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వచ్చిన ఆఫీసు సూచనను చదవటమైనది. (ఆర్.సి. సి.ఇ.10196/JNNURM/2006)

6/193- రేగుల అనూరాధ మునిసిపల్ కార్పోరేషన్ ప్రాధమిక పాఠశాలను అప్పర్ ప్రైమరీ పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయుటకుగాను 2013-14 విద్యా సంవత్సరములో 6వ తరగతిని ప్రారంభించుటకుగాను వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు మరియు ఆటోనగర్ ప్రాంతవాసులు కలిసి అభ్యర్ధించియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసరు గారి రిమార్కుల ప్రకారము 2013-14 విద్యా సంవత్సరములో 6వ తరగతిని ప్రారంభించుటకు, నూతన టీచర్ పోస్టులు శాంక్షన్ కొరకు డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసరు గారికి మరియు రీజనల్ జాయింట్ డైరెక్టరు గారికి లేఖలు వ్రాయడమైనది.

రేగుల అనూరాధ మునిసిపల్ కార్పోరేషన్ ప్రాధమిక పాఠశాలను అప్పర్ ప్రైమరీ పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయుటకుగాను 2013-14 విద్యా సంవత్సరములో 6వ తరగతిని ప్రారంభించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది. (ఆర్.సి.కె1-121287/2013).

7/194- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు జి.వో. ఆర్.టి. నెం.838, తేది: 17-05-2013 ను చదవడమైనది.

ది.03-06-2011న కరస్పాండెంటు, మడోనా స్పెషల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ డెఫ్, కర్మెల్‌నగర్, విజయవాడ వారు, గుణదల నందు పేద, చెవిటి మరియు మూగ వారి కొరకు బిల్డింగు నిర్మాణము చేపట్టుచున్నామని, అందులకు గాను ఉచితముగా బిల్డింగు ప్లాను మంజూరు చేయవలసినదిగా కోరియున్నారనియూ,

సదరు అప్లికేషనును పరిశీలించి, బిల్డింగు ప్లానును మంజూరు చేయు నిమిత్తము రూ.26,95,920/-లను చెల్లించవలసినదిగా ఈ ఆఫీసు వారి ఎండార్సుమెంటు ద్వారా కరెస్పాండెంటు గారికి తెలియచేయడమైనది. వారు గౌరవనీయులైన విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ లగడపాటి రాజగోపాల్ గారు మరియు మాజీ మంత్రివర్యులు శ్రీ దేవినేని నెహ్రూ గారిని సంప్రదించడమైనది. వారు గవర్నమెంటు వారిని సంప్రదించగా గవర్నమెంటు వారు ఆఫీసు వారి రిమార్కులు మరియు గత 3 సంవత్సరముల నుండి సదరు ఆర్గనైజేషనునకు సంబంధించిన ఆడిట్ రిపోర్టులను కోరియున్నారనియూ, సదరు గవర్నమెంటు వారు కోరిన రిపోర్టులను పంపడమైనదనియూ, గవర్నమెంటు వారు సదరు రిపోర్టులను పరిశీలించి, సదరు ఇనిస్టిట్యూషను వారు పేద ప్రజల సర్వీసు కొరకు మరియు చెవిటి, మూగ వారి కొరకు సదరు నిర్మాణము చేపట్టబడుచున్నారని, కావున వారు చెల్లించవలసిన మొత్తము రూ.26,95,920/-లలో 50 శాతము అనగా రూ.13,47,960/-లను మాత్రమే బల్డింగు ప్లాను మంజూరు చేయు నిమిత్తము వసూలు చేసి తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా వారి ఉత్తర్వులు జి.వో.ఆర్.టి.నెం: 838, తేది: 17-05-2013 నందు కోరియున్నారు. సదరు గవర్నమెంటు వారి ఉత్తర్వుల ప్రకారము రూ.13,47,960/-లను మడోనా స్పెషల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ డెఫ్,

కర్మెల్‌నగర్, విజయవాడ వారి నుండి బిల్డింగు ప్లాను నిమిత్తము వసూలు చేసి ప్లాను మంజూరు చేయుటకు గాను అనుమతి మంజూరు చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి4-బి.ఏ.నెం: 656/2011)

8/195- ది.06-01-2012 తేదీ గల లేఖ నెం: 875/2011 నందు, వైస్ ఛైర్మన్, వి.జి.టి.యం.ఉడా వారి లేఖ నందు ఉడా వారిచే "విజయసిరి ఉడా రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు" భవానీపురం మరియు గొల్లపూడి ప్రాంతముల నందు పున్నమి రెస్టారెంటు నుండి రిక్రియేషన్ కమ్ టూరిజం ప్రాజెక్టుగా చేపట్టబడుచున్నదని, ఆ ప్రాంతములోని ప్రయివేటు స్థల యజమానులు 40 శాతము స్థలమును ఉడా వారికి కొన్ని షరతులకు లోబడి అనగా టి.డి.ఆర్.బాండులు ఇచ్చు షరతు పై మరియు నదీ తీరములోని ఎంక్రోచ్‌మెంటులు తొలగించు షరతుల పై ఇచ్చుటకు అంగీకరించినారని మరియు ఎంక్రోచ్‌మెంటులు తొలగించుట ప్రాజెక్టు చేపట్టుటకు అవసరమనియూ, మరియు తొలగించబడిన ఆక్రమణదారులకు జెఎన్‌ఎన్‌యుఆర్‌యమ్ పథకము క్రింద గాని లేదా మరి ఏ ఇతర పథకము నందు గాని ఇళ్లు కేటాయించవలసినదిగా కోరినారు.

పై పరిస్థితుల దృష్ట్యా, మరియు విజయవాడ నగరము నందు సరైన రిక్రియేషన్ సౌకర్యములు లేనందు వలన, ఎకో ఫ్రెండ్లీ ప్రాజెక్టు అయినందువలన, ఈ ప్రాజెక్టు చేపట్టవలసిన అవసరము ఉన్నది. మరియు పైన పేర్కొనబడిన రోడ్డు మాస్టరు ప్లాను నందు 80 అడుగుల రోడ్డుగా మార్పు చేయబడినందు వలన మరియు నేషనల్ హైవే రోడ్డునకు సమాంతరమైన రోడ్డు అగుచున్నందు వలన నేషనల్ హైవే నందు ట్రాఫిక్ తగ్గించవచ్చుననియూ, మరియు పై స్థలము ప్రయివేటు స్థలము అయినందు వలన నగరపాలక సంస్థ పై ఆర్థిక భారము ఉండదనియూ

కావున, విజయసిరి ఉడా రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు" చేపట్టుటకు విజయవాడ నగరపాలక సంస్థకు ఎటువంటి అభ్యంతరము లేదనియూ తెలియచేయుటకు కౌన్సిలు వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి1-120912 / 2013)

9/196- శ్రీ యలమంచిలి రవి గారు, గౌరవ శాసన సభ్యులు విజయవాడ తూర్పు నియోజకవర్గం, తేది: 06-06-2013 న గల వారి లేఖ నెం: 245/2013 నందు తమ నియోజకవర్గంలోని ఇండోర్ స్టేడియం పూర్తిగా ధ్వంసమయి క్రీడాకారులకు ఉపయోగపడే స్థితిలో లేదనియు, దీని రిపేర్లు నిమిత్తము రూ.2.50 కోట్లు ఖర్చు అగుననియూ, విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక ఇబ్బందులలో ఉన్నందున, దీనిని అభివృద్ధిపరచి ప్రజలకు మరియు క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావలసినదిగాను మరియు సదరు స్టేడియంను స్పోర్టు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా అభివృద్ధిపరచుటకుగాను సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయవలసినదిగా కోరినారు.

అందు పై శ్రీ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంను పరిశీలించగా ఆటలకు అనుగుణంగా లేదు మరియు రిపేర్లు చేసి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది.

పై పరిస్థితుల దృష్ట్యా సదరు స్టేడియంను స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి వారి సొంత నిధులతో అభివృద్ధిపరచి క్రీడాకారులకు అందుబాటులోనికి తీసికొచ్చుటకు కార్పోరేషనుకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియచేయుటకు, సదరు స్టేడియంను విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు సంయుక్తముగా నిర్వహించు విషయములో విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరును ఎక్స్-అఫిషియో వైస్ ఛైర్మన్‌గా నియమించుటకుగాను కార్పోరేషను వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-130916 / 2013)

10/197- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాంబే కాలనీలోని ఎక్సెల్ ప్లాంటు వద్ద గల 45 x 55 మీటర్ల స్థలమును 11/33 కె.వి.సబ్ స్టేషన్ను ఏర్పాటు చేయుటకుగాను APSPDCL విజయవాడ వారికి కేటాయించవలసినదిగా అసిస్టెంటు డివిజనల్ ఇంజనీరు, ఆపరేషన్ D2 వారు కోరియున్నారు. సదరు సబ్ స్టేషను ఏర్పాటు చేయుట ద్వారా G+3 గృహ సముదాయములకు 4992 సర్వీసు కనెక్షన్లను, 156 ఇతర సర్వీసులు, 5 వీధిలైట్ల పాయింట్లు ఏర్పాటు చేయుటకు మరియు భవిష్యత్తులో నగరపాలక సంస్థకు అవసరమైన కరెంటును సరఫరా చేయుట జరుగునని తెలియచేసియున్నారు.

కావున వాంబే కాలనిలోని ఎక్సెల్ ప్లాంటు నందు ఆగ్నేయం మూలన 45x55 మీటర్లు అనగా 2475 చ.మీ. విస్తీర్ణము గల స్థలము నందు 11/33 కె.వి.సబ్ స్టేషను ఏర్పాటు చేయుటకు గాను APSPDCL, విజయవాడ వారికి నగరపాలక సంస్థ వారి అంగీకారమును తెలియచేయుటకు గాను కౌన్సిలు వారి అనుమతి కోరగా, కౌన్సిలు వారి తీర్మానము నెంబరు: 11/179, తేది: 25-04-2013 నందు " పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించినారు ".

అందు పై ఈ క్రింది సమాచారము సమర్పించడమైనది. సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్), APSPDCL వారు తమ లేఖ నెం: SE/O/VJA/Tech/SBE-I/F./D.No: 247/2013, dt.22-04-2013 ద్వారా కృష్ణా జిల్లా నందు పెరిగిన విద్యుత్ వాడకము వలన 50 సబ్ స్టేషన్లను రూ.66.69 కోట్ల అంచనాతో ఏర్పాటు చేయుటకు గాను, వివిధ కాంట్రాక్టు ఏజన్సీలను నియమించుట జరిగినదనియూ, కాని సదరు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయుటకు నిర్దేశించబడిన స్థలములను APSPDCL వారికి అప్పగించియుండలేదని తెలియచేయుచూ, విజయవాడ నగరపరిధిలో ఈ క్రింది ప్రదేశముల నందు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలములను కేటాయించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించవలసినదిగా కలెక్టరు, కృష్ణా జిల్లా వారిని కోరుచూ, సదరు లేఖ ప్రతిని నగరపాలక సంస్థ వారికి పంపియున్నారు.

1) మధు గార్డెన్సు 2) న్యూ రాజరాజేశ్వరిపేట 3) కె.జి.మార్కెట్టు 4) **వాంబే కాలని** 5) అయోధ్యానగర్ 6) పాత గవర్నమెంటు హాస్పటల్ 7) గులాబీతోట (రోకళ్లపాలెం) 8) మ్యూజియం రోడ్డు 9) సీతారాంపురం 10) భారతీనగర్ 11) ఇ.యస్.ఐ.హాస్పటల్ 12) గవర్నమెంటు హాస్పటల్ 13) దర్శిపేట.

కావున పై తెల్పిన సమాచారము మేరకు APSPDCL వారు కోరిన 13 ప్రదేశములలో ప్రస్తుతము వాంబే కాలని ప్రాంతములో ఎక్సెల్ ప్లాంటులో 2475 చ.మీ. విస్తీర్ణము గల స్థలమును గుర్తించబడినందున సదరు స్థలము నందు APSPDCL వారు 33/11 కె.వి.సబ్ స్టేషను ఏర్పాటుచేయుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి1-121710/2013)

11/198- లేఖ నెం.HUDCO/HRO/CSR/2012/742, తేది: 14-12-2012 నందు హడ్కో వారు వారి సామాజిక బాధ్యత పాలసీ ప్రకారము వారి వార్షిక ఆదాయములో 3 శాతము నిధులను ఉపయోగించుటకుగాను వివిధ ప్రదేశములను గుర్తించి, సదరు ప్రదేశములందు 1) నైట్ షెల్టర్లు నిర్మాణము, 2) స్కిల్ అప్ గ్రేడేషన్ సెంటర్ నిర్మాణము, 3) మురికివాడలలో మరుగు దొడ్ల నిర్మాణము చేపట్టుటకు నిర్ణయించి, అందుకు అవసరమగు నిధులను పూర్తిగా మంజూరు చేయబడునని తెలియచేసియున్నారు.

అందుపై నగరపాలక సంస్థ ఆవరణలోని నైరుతి భాగము నందు 300 చ.మీ. స్థలము నందు స్కిల్ అప్ గ్రేడేషన్ సెంటర్ నిర్మాణమునకు సదరు స్థలమును కేటాయించి, హడ్కో వారు అందుకు అవసరమగు రూ.40.00 లక్షల నిధులు విడుదల చేయుటకుగాను తమ సమ్మతిని తెలియచేసినందున, సదరు స్థలము నందు హడ్కో వారు నిర్ణయించిన విధముగా నిర్మాణము చేపట్టుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి1-131510/2013).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

| | |
|---|---|
| శ్రీ టి.రామ్‌గోపాల్, | టు |
| సెక్రటరీ ఇన్‌చార్జ్ మరియు | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| సూపరింటెండెంటు, | నగరపాలక సంస్థ, విజయవాడ |
| నగరపాలక సంస్థ, విజయవాడ. | మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి |

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.13-07-2013 న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌ఛార్జ్.

**ది.13-07-2013న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/188 మరియు 2/189 | రికార్డు చేయడమైనది. |
| 3/190 | మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణము చేపట్టుటకు ప్రభుత్వము వారిని కోరుటకు ఆమోదించడమైనది. |
| 4/191 | ఆఫీసు వారి సూచనను వాయిదా వేయడమైనది. |
| 5/192 | ఆమోదించడమైనది. |
| 6/193 | ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు అయిన తదుపరి స్కూల్‌ను అప్ గ్రేడ్ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 7/194 | ప్రభుత్వము వారి ఉత్తర్వులు రికార్డుచేస్తూ ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 8/195 | పట్టణ ప్రణాళిక శాఖ వారు సూచించిన విధముగా నిరభ్యంతర సర్టిఫికెట్ ఇచ్చుటకు ఆమోదించడమైనది. |
| 9/196 | స్పోర్ట్సు అధారిటీ వారికి లేఖను వ్రాయవలసినదిగా సూచిస్తూ తీర్మానించడమైనది. |
| 10/197 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్. వారిచే సదరు స్థలముల యొక్క విలువను చెల్లించవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 11/198 | నగరపాలక సంస్థ ఆఫీసులోని స్థలమునకు బదులుగా వేరొక చోట స్థలమును పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది. |
| సం./- టి. రామ్‌గోపాల్,<br>సెక్రటరీ ఇన్‌ఛార్జ్ మరియు<br>సూపరింటెండెంటు,<br>నగరపాలక సంస్థ, విజయవాడ. | సం./- డా. బుద్ధ ప్రకాష్ ఎం.జ్యోతి,<br>ప్రత్యేక అధికారి,<br>విజయవాడ నగరపాలక సంస్థ<br>మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా. |

// నకలు //